ప్రజాశక్తి

మంగళవారం 16 డిసెంబర్ 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

డాక్టర్ రాజేశ్వరావుకు మాతృవియోగం

విఎస్ఆర్, సిపిఎం జిల్లా కమిటీ సంతాపం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరరావు తల్లి బృంగి కాంతమ్మ (90) వయో భారంతో ఆదివారం రాత్రి మృతిచెందారు. ఆమె మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. కాంతమ్మ ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారన్నారు. సారా వ్యతిరేక ఉద్యమంలో పాల్గొని కేసులు ఎదుర్కొన్నారని తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. ఆపార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, మాదాల వెంకటేశ్వర్లు, గోగుల శ్రీనివాసులు,కె. అజయ్‌కుమార్, మంగళ పుల్లయ్య, ఎం.వెంగయ్య, టి,గోపాల్, రెహనాబేగం, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ సంతాపం ప్రకటించారు. మృతురాలికి ముగ్గురు కుమారులు, ఆమె అంత్యక్రియలు సోమవారం వింజమూరులో నిర్వహించారు.

బి కాంతమ్మ (ఫైల్)

పెంచలయ్యను యువత ఆదర్శంగా తీసుకోవాలి

గంజాయికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం - సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

పెంచలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న వాసుకి, విఎస్ఆర్ తదితరులు

ప్రజాశక్తి-నెల్లూరు : గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాలను అరికట్టడంలో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గంజాయి మాఫియా చేతిలో ప్రజానాట్యమండలి కళాకారుడు కె.పెంచలయ్య సంతాప సభ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని టౌన్‌హాల్‌లో నిర్వహించారు. ముందుగా పెంచలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం సభ ప్రారంభోత్సవానికి ముందు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సభా కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజానాట్యమండలి కళాకారుడు, సిపిఎం సభ్యులు కె.పెంచలయ్య ఏ ఆశయసాధన కోసం పోరాటం చేస్తూ గంజాయి మాఫియా చేతిలో దారుణంగా హత్యకు గురయ్యారో.. ఆ ఆశయ, లక్ష్య సాదనకోసం ప్రతిజ్ఞ తీసుకునేందుకు ఈ సంస్మరణ సభ నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ సభలో రెండు నిమిషాలు మౌనం పాటించుకొని తిరిగి వెళ్లిపోతే ఆ కళాకారుడు చేసిన పోరాటానికి న్యాయం చేసినట్లు కాదన్నారు. పెంచలయ్య జిల్లా యువతరానికి ఒక ఆదర్శవంతంగా నిలిచారన్నారు. యువత అంటే ప్రజా సమస్యల పరిష్కారానికి, సమాజంలో చోటుచేసుకుంటున్న అన్యాయం, అక్రమాలపై ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ అరాచకశక్తులకు వ్యతిరేకంగా పోరాటం సాగించేలా ఉండాలని సమాజానికి చాటిన మహోన్నత వ్యక్తి పెంచలయ్య అన్నారు. పెంచలయ్యను ఆదర్శంగా తీసుకొని యువత రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. పెంచలయ్యపై దాడి చేసి హత్యగావించిన వారిని, అందుకు సహకరించిన వారిని కఠినంగా శిక్షించడంతోపాటు గంజాయి మాఫియాను పూర్తిగా నిర్మూలించిన రోజే ఆయన మరణానికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగినట్లు అన్నారు. రాజకీయ అండతో, అధికారపక్షం అండదండలతో ఇటువంటి సంఘ విద్రోహశక్తులు విజృంభిస్తాయన్నారు. ఎవరి అండదండలుంటే పెంచలయ్యను హత్యచేసిన ముఠా సభ్యులు పట్టపగలు పాఠశాల నుంచి తన కుమారులను ఇంటికి తీసుకెళ్తున్న సమయంలో ఇటువంటి దాడికి పాల్పడినారంటే ఒక్కసారి ఆలోచన చేయాల్సి వస్తుందన్నారు. గంజాయి మత్తులో ఉన్న ముఠా సభ్యులు చేసిన హత్య కాదని, గంజాయి మాఫియా తన వ్యాపార ప్రయోజనాలను కాపాడుకోవాలన్న సంకల్పంతో, కక్షతో చేసిన హత్య అన్నారు. ఈ హత్య కేసు విచారణలో న్యాయస్థానం,ప్రజా న్యాయవాదులు, ప్రభుత్వ న్యాయవాదులు స్పందించి ఈ ఘటనకు పాల్పడిన వారికి కఠిన శిక్ష పడే విధంగా వాదించాలని పిలుపు నిచ్చారు. పోలీసు యంత్రాంగం, ప్రభుత్వం సైతం చర్యలు తీసుకోవాలన్నారు. మృతుడు కుటుంబానికి పార్టీ పూర్తిగా అండగా నిలుస్తుందన్నారు. కలెక్టర్ హామీ ఇచ్చిన విధంగా పెంచలయ్య భార్య కె.దుర్గకు ప్రభుత్వ ఉద్యోగావకాశం కల్పించాలని, అదే విధంగా పొలం పంపిణీ చేయాలని, పక్కా ఇంటిని నిర్మించి అందజేయాలని, కుమారులు ఎంత వరకు చదువుకుంటారో అంత వరకు ప్రభుత్వం ఖర్చు భరించాలన్నారు. ఇటీవల రాజకీయ ఫ్యాక్షనిజంలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయం చేసిందన్నారు. ఒక సామాజిక కారణంతో, ఒక లక్ష్యం కోసం చేస్తున్న పోరాటంలో మాఫియా చేతిలో మృతి చెందిన వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ జిల్లాలో లేడీ డాన్‌లు విజృంభిస్తున్నారంటూ మాట్లాడారని, అందుకు ఎవరు కారణమని, ప్రభుత్వ పాలన సక్రమంగా ఉంటే ఇటువంటి డాన్‌లు ఏ విధంగా పుట్టుకొస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు యు.వాసుకి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అసాంఘిక శక్తులు కమ్యూనిస్టులపై, సోషల్ యాక్టివిస్టులపై దాడులకు పాల్పడటం అమానుషమన్నారు. స్థానికంగా రాజకీయ నాయకులతో సంబంధాలున్న గంజాయి మాఫియా సభ్యుల ఆగడాలను ప్రశ్నిస్తున్న వారిపై దాడులు నిర్వహించడం దారుణమన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో ప్రజల నుంచి విరాళాల రూపంలో సేకరించిన రూ.7.20 లక్షల నగదును మృతుడు పెంచలయ్య సతీమణి కె.దుర్గ, కుమారులకు అందజేశారు.

సభకు హాజరైన జనం

సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి .శ్రీనివాసరావు

సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ వాస్తవానికి నెల్లూరు జిల్లా చాలా ప్రశాంతమైనటువంటి జిల్లా అని, అటువంటి జిల్లాలో గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు యువతని బానిసలను చేస్తూ, గంజాయి బ్యాచ్ రాజకీయ నాయకుల అండదండలతో పెట్రేగిపోతుందన్నారు. ఒక ప్రశాంతమైన జిల్లాలో గంజాయి మాఫియా దాడులకు పాల్పడి అమాయకుడైన ప్రజా నాట్యమండలి కళాకారుడిని దారుణంగా హత్యగావించబడితే రాష్ట్ర ముఖ్యమంత్రి, హోంశాఖ మంత్రి ఈ ఘటనపై మాట్లాడకపో వడం దారుణమన్నారు. ఇటువంటి గంజాయి బ్యాచ్ పై పోలీసులు రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి, ఇటువంటి వారిని సమాజంలో తిరగనీయకుండా కట్టడి చేయాలని కోరారు. ఆర్‌డిటి కాలనీలో గంజాయి బ్యాచ్ కి వ్యతిరేకంగా యువతను చైతన్యం చేస్తూ, ఆ కాలనీలలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పిన పెంచలయ్య పై గంజాయి గుండాలు అత్యంత కిరాతకంగా, పిల్లల ముందే హత్య చేయడం దుర్మార్గం. పెంచలయ్య ఆశయ సాధన కోసం , గంజాయి, డ్రగ్స్ కి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. అదేవిధంగా సమాజం మార్పు చెందాలని, యువత చెడు మార్గం పట్టకుండా గంజాయి మత్తుపదార్థాలకి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ ప్రాణాలు అర్పిం చిన పెంచలయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకునేందుకు, ఆ కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం, పెంచలయ్య భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పి ంచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు, గోగుల శ్రీనివాసులు, మంగళపుల్లయ్య, తుళ్లూరు గోపాల్, కె.అజయ్‌కుమార్, మూలె వెంగయ్య, ఎస్‌కె రెహనాబేగం, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, రాంబాబు (సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసి) లక్ష్మీరెడ్డి (సిపిఐఎంఎల్) బసవరాజు (ఎస్‌యుసిఐ) శివశంకర్ (ఒపిడిఆర్) భానుశ్రీ (టిడిపి) జానకీ ప్రసాద్ (బిఎస్‌పి) విజయ మోహన్‌రెడ్డి (ఐలు) అబ్బుయ్‌రెడ్డి (పౌరహక్కుల సంఘం) కెసి పెంచలయ్య (గిరిజన సంఘం) కాంగ్రెస్ సిటి ఇన్‌ఛార్జ్ నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'అమరజీవి'కి ఘన నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు

అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తి ప్రదాత అని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ పిలుపు నిచ్చారు. సోమవారం నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు పొంగూరు నారాయణ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తో కలిసి కలెక్టర్ హిమాన్షు శుక్ల పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పురపాలక శాఖ మాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ, రాష్ట్రవక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు.జిల్లా పోలీసు కార్యాలయంలో ఆమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఎస్‌పి కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్ల పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆమె సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు స్మతులు, సేవలను ఉద్బోధించారు. ఎస్‌బి డిఎస్‌పి శ్రీనివాసరావు, ఏఒ చంద్రమౌళి, వెల్ఫేర్ ఆర్ఐ రాజారావు ఉన్నారు.



పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మంత్రి

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి- నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరి ష్కారంలో నిబంధనలకు లోబడి మానవత్వంతో కూడిన పరిష్కారం చూపాలని అధికారులను కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డి ఆర్ ఓ విజయ్ కుమార్, డిపిఒ వసుమతి జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి తదితరులు అర్జీలు స్వీకరించారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఇతర అధికారులతో కలసి ఘన నివాళి అర్పించారు.జిల్లాల పునర్విభజనలో భాగంగా కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చడం పై వివిధ ప్రజా సంఘాలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వినతిపత్రం అందజేశారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

విచారణ జరిపి న్యాయం చేస్తాం..

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాధితుల నుంచి స్వీకరించిన ఫిర్యాదలన్నింటినీ చట్ట ప్రకారం విచారణ చేపట్టి న్యాయం చేస్తామని ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్ల పేర్కొన్నారు. సోమవారం ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో 114 ఫిర్యాదులు స్వీకరించినట్లు మీడియాకు తెలిపారు భాగంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫిర్యాదుదారులను మాట్లాడించి, వారికి తక్షణమే ఉపశమనం కలిగించే విధంగా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. ఎస్‌బి డిఎస్‌పి శ్రీనివాసరావు , లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి , డిసిఆర్‌బి సిఐ రామారావు, మహిళా స్టేషన్ సిఐ సుబ్బారావు, వెల్ఫేర్ ఆర్ఐ రాజారావు ఉన్నారు.

వైద్యశాల సిబ్బంది పనితీరుపై 'ఇంటూరి' ఆగ్రహం

ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సిబ్బంది పనితీరుపై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కొంతమంది డాక్టర్లు, వివిధ విభాగాల సిబ్బంది పనితీరు సక్రమంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం సోమవారం నిర్వహించగా ఎంఎల్ఎ నాగేశ్వరరావు హాజరయ్యారు.రోగులనుంచి ఇటీవల కాలంలో పదేపదే ఫిర్యాదులు వస్తున్నాయని ప్రస్తావించిన ఎమ్మెల్యే, ఎందుకు అలా జరుగుతోందో సిబ్బంది ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణి, డాక్టర్లు శకుంతల, వెంకట్ రెడ్డి, రాంబాబు, కళ్యాణ్ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య మువ్వల భూషయ్య, శిగా తిరుపాలు, వంకాయలపాటి మీనా కుమారి పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సిఐటియు జెండా ఆవిష్కరణలు

జెండా ఎగురవేస్తున్న సిఐటియు నాయకులు

జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు

ప్రజాశక్తి-నెల్లూరు : విశాఖలో ఈ నెల 31 నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ రాష్ట్ర కమిటీ సూచనల మేరకు సోమవారం జిల్లా వ్యాప్తంగా కార్మికులు స్వచ్ఛందంగా తమ నివాసలపై, ప్రధాన సెంటర్లలో సిఐటియు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. రూరల్ నియోజకవర్గం పరిధిలోని 29వ డివిజన్ ప్రాంతంలోని గాంధీనగర్ మున్సిపల్ మస్టర్ కేంద్రం ప్రాంతంలో సిఐటియు జెండాను మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ జనరల్ వైద్యశాల సెంటర్‌లో అంబులెన్స్ యూనియన్ ఆధ్వర్యంలో, టిటిడి కళ్యాణ మండపం సెంటర్‌లో ట్రాలీ ఆటో కార్మికులు సిఐటియు జెండా ఆవిష్కరించారు.ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న వెహికల్ షెడ్ ప్రాంతంలో, ఎసి నగర్ సెంటర్ ప్రాంతంలో, తోటబడి సెంటర్ ప్రాంతంలో,కోటమిట్ట సెంటర్ ప్రాంతంలో, సిఐటియు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.17వ డివిజన్ ఆధ్వర్యంలో అపోలో సెంటర్‌లో సిఐటియు నాయకులు నజీర్ ఆధ్వర్యంలో,డైకాస్ రోడ్డు సెంటర్‌లో స్థానిక నాయకులు ఖాదర్ వల్లి, ఆర్‌టిసి 1,2 డిపోల ఎస్‌డబ్ల్యుఎఫ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.దశరథ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని ఆటో స్టాండ్ ప్రాంతంలో, విఆర్‌సి సెంటర్ సమీపంలోని ముత్తుకూరు బస్టాండ్ ప్రాంతంలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు.

సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో

విశాఖలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు ఏ శ్రీనివాసులు, జి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మహాసభలనుజయప్రదం చేయాలని కోరుతూ సోమవారం సిఐటియు శ్రేణులు నగరంలోని నివాస ప్రాంతాల్లో, కార్మిక వాడల్లో ఎర్రజెండాలు ఎగరవేశారు. సంతపేట ఐరన్ ముఠా వర్కర్స్ యూనియన్, టింబర్ ముఠా వర్కర్స్ యూనియన్, జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్, సండే మార్కెట్ యూని యన్, కార్ స్టాండ్ ఇతర యూని యన్ల ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో సిఐటియు నాయకులు పాల్గొని ప్రసంగించారు. సిఐటియు నగర కార్యదర్శి వర్గ సభ్యులు కత్తి శ్రీనివాసులు, ఆర్ శ్రీనివాసులు,స్వర్ణ బాబు, పి సుధాకర్, ఏం అశోక్, మూలం ప్రసాద్, ఎ కామాక్షి, కామాక్షమ్మ పాల్గొన్నారు.

నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో..

సిఐటియు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో..

సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని రూరల్ ప్రాంతంలోని 29 డివిజన్ గాంధీనగర్ ఆర్‌టిసి ఆటో స్టాండ్, ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ రీజనల్ ఆఫీస్ వద్ద బొల్లినేని సెంటర్ టీటీడీ సెంటర్ వి ఆర్ సి ముత్తుకూరు బస్టాండ్ డైకాస్ రోడ్ అపోలో సెంటర్ కార్మికులు తమ నివాసాలపై జెండాలు ఎగురవేశారు. మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, సిఐటియు రూరల్ అధ్యక్షులు ఎం సుధాకర్ ,కార్యదర్శి కే పెంచల నరసయ్య, ఉపాధ్యక్షులు కొండా ప్రసాద్ మాట్లాడారు. విశాఖపట్నంలో జరిగే అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సిఐటియు నాయకులు ఖాజావలి, ఆర్ ఎం సునీల్ ,జి శ్రీనివాసు లు, కే సామ్సన్ ,లవన్ కుమార్, పెంచలయ్య, మాలకొండయ్య ,గయాజ్ ,దేశ మూర్తి, జావీద్ ,నజీర్ ,షేక్ ఖలీల్ ,షాన్వాద్ ,ఇక్బాల్ ఉన్నారు.

ఉలవపాడు : సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు జీవీబీ కుమార్ పిలుపు నిచ్చారు. విశాఖలో జరుగు నున్న సిఐటియు 18 జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం మండల ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఉలవపాడులోని శింగరాయ కొండ బస్టాండ్ సెంటర్‌లో సిఐటియు జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కుమార్ మాట్లాడారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పోట్లూరుమండల కార్య సిఐటి నాయకులుదర్శి పోట్లూరి. రవి, సిఐటియు నాయకులు కోదండం, సుబ్బారావు, శ్రీనువాసులు ఉన్నారు.

ఉలవపాడులో..

వలేటివారిపాలెం : సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని పంచాయతీ ఆఫీస్ వద్ద సిఐటియు జెండాను సిఐటియు మండల కన్వీనర్ సాదు చెన్నకేశవులు ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ పాల్గొన్నారు. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం వలేటివారిపాలెం మండల మండలనాయకులు దార్ల మాధవరావు,పి.శివ,ఉన్నం నరేంద్ర, జె మాల కొండయ్య,కె మసలయ్య, ఎం. ప్రకాశం, హరిబాబు, అంజయ్య, లక్ష్మినారాయణ,నరసింహం పాల్గొన్నారు.

వలేటివారిపాలెంలో..

తోటపల్లిగూడూరు : కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మారు బోయిన రాజా పిలుపునిచ్చారు. అఖిల భారత మహాసభలను పురస్కరించుకొని సోమవారం తోటపల్లి గూడూరు మండలం నరుకూరు సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియూ జెండాను మండల సిఐటియు కో కన్వీనర్ ఎస్. కె మస్తానమ్మ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రాజా, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మధుసూదనమ్మ లు పాల్గొన్నారు.కార్యక్రమంలో నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ కార్యదర్శి ఆరణి గోపి, ట్రెజరర్ శివ, గణేష్, మనోహర్, భాస్కర్, శేషయ్య, ఆశా వర్కర్ హేమ, రమణమ్మ, చెంచమ్మ స్వాతి, అనిత, ప్రశాంతి, సుల్తానా, మస్తానమ్మ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి : వైసిపి

ప్రజాశక్తి-కందుకూరు : వైసిపి సంస్థాగత నిర్మాణంలో భాగంగా సోమవారం పట్టణ ంలోని 5వ వార్డు బందా వనంలో వార్డ్ పార్టీ కమిటీ వివిధ విభాగాల అధ్యక్షులను, కమిటీలను ఎన్నుకుంది. పార్టీ అన్ని విభాగాల బలమైన కమిటీల నిర్మాణంతోనే పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని వైసిపి నాయకులు అన్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ నాయకత్వంలో పార్టీ బలపడుతుందన్నారు. ఆ పార్టీ నాయకులు షేక్ రఫీ, గణేషం. గంగిరెడ్డి, ముప్పవరపు. కిషోర్,గేరా మనోహర్,చనమాల కోటేశ్వరరావు, సిహెచ్. కష్ణారెడ్డి, రావులకొల్లు బ్రహ్మానందం, వల్లూరి కోటేశ్వరరావు, కట్టా శరత్, చనమాల వాసు,ఎలితోటి చెన్నయ్య, తలపనేని గోపి, ఎరమాల.నాగభూషణం, షేక్ రహీం, ఎడ్ల మాధవరెడ్డి, గేరా శివప్రసాదు, జిల్లెలమూడి కోటేశ్వరరావు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలలో

భార్యాభర్తలిద్దరికీ పతకాలు

ప్రజాశక్తి-నెల్లూరు: శని ఆది,వారాల్లో రాష్ట్రస్థాయి లో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ 2025 లో 60 సంవత్సరాల విభాగంలో నెల్లూరులో జైలు సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ నవంబర్‌లో పదవి విరమణ చేసిన శ్రీరామ రాజారావుకు లాంగ్ జంప్ లో మూడో స్థానం, ఐదు కిలోమీటర్ల నడకలో మూడో స్థానం సాధించారు. రాజారావు సతీమణి నల్లమోతుల పద్మావతి 40 ఏళ్ల విభాగంలో, ఐదు కిలోమీటర్ల నడకలో ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ వచ్చింది. 100 మీటర్లు పరుగు పందెంలో మూడో స్థానం, లాంగ్ జంప్ లో మూడు స్థానం సాధించారు. ఈ పోటీలు గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం,పాలపర్రులో శని, ఆదివారాల్లో నిర్వహించారు. ఈ పోటీలలో విజేతల గా నిలిచిన రాజారావు, పద్మావతి దంపతులకు ప్రశంసా పత్రాలతో పాటు పథకాలను కూడా అందజేశారు.కనిగిరి కి చెందిన రిటైర్డ్ రైల్వే మెయిల్ గార్డు వి.చంద్రయ్య , మంచిగళ్ళు అనంత్, ఒలేటి ప్రసాద్, సుబ్బరాయుడు, పూర్వపు ఎస్‌ఎఫ్ఐ నాయకులు పి. మహేష్, అభినందనలు తెలిపారు.

30 శాతం ఐఆర్ ప్రకటించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు : కూటమి ప్రభుత్వం తక్షణమే 12వ పిఆర్‌సి ప్రకటించాలని, ఉద్యోగులకు 30 శాతం ఐఆర్‌ను అందజేయాలని యుటిఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో యూటిఎఫ్ 51వ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.వి.శేషులు అధ్యక్షత వహించారు. ఈ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా యుటిఎఫ్ పూర్వపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాబు రెడ్డి, ప్రస్తుత రాష్ట్ర కార్యదర్శి ఎన్ నవకోటేశ్వరావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాల్టు పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విధానాలు మార్పు చేయడం వలన విద్యార్థులు ఉపాధ్యాయులు ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఉపాధ్యాయులకు పాఠశాలలలో బోధన కన్నా బోధనేతర పనులు ఎక్కువైనాయ, వాటిని ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరములు కావస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు ఏవి పట్టించుకోలేదన్నారు. ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కౌన్సిల్ సమావేశంలో గత సంవత్సర కాలం జిల్లా కమిటీ చేసిన కషి నివేదికను జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ చలపతి శర్మ ప్రవేశపెట్టడం దానిపై అన్ని మండల శాఖల చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక

జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎం.సి అచ్చయ్య ,అధ్యక్షులుగా వీరి శేషులు, అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్.కె ఖాజావలి, అసోసియేట్ అధ్యక్షురాలు పి. సుభాషిని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జీవి చలపతి శర్మ, కోశాధికారిగా ఏ మురళీధర్ రావు,14 మంది జిల్లా కార్యదర్శులను, ఏడుగురు రాష్ట్ర కౌన్సిలర్లు, ఏడుగురు ఆడిట్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రైతులకు పరిహారం చెల్లించాలి : సిపిఎం

గుడ్లూరు : రామాయపట్నం పోర్టు కోసం స్వాధీనం చేసుకున్న దళితులు సాగు చేసుకుంటున్నా భూములకు పరిహారం చెల్లించాలని బాధిత రైతులు గుడ్లూరు తహశీల్దార్ కార్యాలయం దగ్గర సోమవారం ధర్నా నిర్వహించారు మండలంలోని చేవూరు జాతి రహదారి దగ్గర నుంచి పోర్టు వద్దకు రహదారి నిర్మించేందుకు స్వాధీనం చేసుకున్న 14 మంది దళిత రైతులకు చెందిన భూములకు పరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పింద న్నారు. ఇంతవరకు చెల్లించలేదని చేవూరుకు చెందిన రాజగోపాల్ తెలిపారు. సిపిఎం మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. రైతు సంఘం నాయకులు దామ కష్ణయ్య గుడ్లూరు సిపిఎం కార్యదర్శి కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున ఐద్వ అధ్యక్షురాలు సుంకర విజయలక్ష్మి నిర్వాసితులు రాజగోపాల్ కొండయ్య జేమ్స్ విశాఖ అఖిల గుంట చిన్నమ్మ నీళ్లపల్లి అంకయ్య చేవూరి గంగయ్య చిన్నమ్మ అరుణ గోచపాతల కోటయ్య చేవూరు బాదుల్లా నవమ్మ రాజయ్య , సుభాన్ ఉన్నారు.

ఎల్ఐసి ఏజెంట్ల నిరసన

ప్రజాశక్తి కందుకూరు : బీమా రంగ సంస్థల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు వ్యతిరేకంగా సోమవారం కందుకూరు ఎల్ఐసి కార్యాలయం వద్ద ఏజెంట్లు యూనియన్ ఏఒఐ (సిఐటియు) నిరసన చేపట్టింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కోశాధికారి బి శివయ్య మాట్లాడారు. కందుకూరు బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు బి మధుసూదన్, మల్లిఖార్జునరెడ్డి, కోశాధికారి పిచ్చయ్య, నాయకులు కే మాల్యాద్రి ,మంచాల శీను, శ్రీధర్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి మేయర్‌గా రూప్‌కుమార్ యాదవ్

నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ పదవికి పొట్లూరు స్రవంతి ఆదివారం రాజీనామా చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మున్సిపల్ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ నిర్దేశాల మేరకు డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ ను ఇన్‌ఛార్జి మేయర్‌గా నియమిస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

జామాయిల్ సాగు వివాదంపై విచారణ

ప్రజాశక్తి-సైదాపురం : మండలంలోని పాలూరు రెవెన్యూ పరిధిలోని పాలూరులో నెలకొన్న జామాయిల్ సాగు వివాదంపై సోమవారం నెల్లూరు ఆర్‌డిఒ విచారణ చేపట్టారు. ఆ విచారణపై దళిత రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నరు. ఈ విచారణ తీరుపై బాధిత రైతులు తలమల మస్తానయ్య, ఆములూరు ప్రసాదు, శ్రీను తీవ్ర అసంతప్తి వ్యక్తం చేశారు.సొసైటీ అధ్యక్షుడు అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు తమ దగ్గర లీజుకు తీసుకున్న వేమసాని సుబ్బారామయ్య తదితరులు అనేక ఇబ్బందులు పెట్టి జామయిల్ కొట్టు కోకుండా చేసి బెదిరించి తమ దగ్గర డబ్బులు వసూళ్ల చేశారని ఆర్‌డిఒ దృష్టికి తీసుకెళ్లారు.వారు బెదిరించి 41 మంది రైతుల దగ్గర వసూళ్ల చేసిన సుమారు రూ. 12లక్షల 30 వేలు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ స్వయంగా గ్రామానికి వచ్చి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న అన్యాయాన్ని పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరారు.

మీడియాతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి : మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కాలనీలు నిర్మించి ఇవ్వాలని, మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో కావలి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కావలి మున్సిపాలిటీలో 2016 సంవత్సరం నుండి డైలీ వేజ్ పారిశుధ్య కార్మికులుగా 2025 సంవత్సరం వరకు కొనసాగుతున్నారని తెలిపారు. కార్మికుల నెలవారి వేతనం రూ.10వేలు ఉండగా, పెరిగిన ధరలకు అనుగుణంగా డైలీ వేజ్ కార్మికులకు జిల్లా మినిమం ఏజ్ కమిటీ జిల్లా కలెక్టర్ 2025 – 2026 ధరలకు అనుగుణంగా డైలీ వేజ్ వర్కర్స్ కమిటీ జిల్లా కలెక్టర్ పారిశుధ్య కార్మికుల వేతనం రూ.597 గా నిర్ణయించారని, కమిటీ ఏదైతే నిర్ణయించారో ఆ మేరకు డైలీ వేజ్ వర్కర్స్ వేతనం అమలు చేయాలన్నారు. తక్షణమే మున్సిపల్ కార్మికుల తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమానికి సంసిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ గౌరవాధ్యక్షులు మండ్ల వెంకటేశ్వర్లు, అధ్యక్షులు ఎండ్లూరి ఆదినారాయణ, కార్యదర్శి తన్నీరు వెంకటేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లి అంకయ్య, సిపిఐ కావలి నియోజకవర్గ సహాయ కార్యదర్శి దమ్ము దర్గాబాబు, పి వెంకట్ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

'శాంతినికేతన్' విద్యార్థుల హవా..

ప్రజాశక్తి-అనంతసాగరం : నియోజకవర్గ స్థాయిలో జరిగిన మనోహర్ రెడ్డి మెమోరియల్ మెగా స్పోర్ట్స్ మీట్లో శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. సీనియర్ బాలికల విభాగంలో 100, 200 మీటర్ల పరుగు పందెంలో ఎస్కె.మహీన్, ప్రథమ స్థానం, ఎల్.రాణి ద్వితీయ స్థానం, 200మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్‌లో ఎ.అనిత ద్వితీయ స్థానాలు, ఎల్.రాణి మూడవ స్థానం, షాట్ పుట్లో ఎస్కె.జావేరియా ద్వితీయ స్థానం, కె.వాణి తృతీయ స్థానం సాధించారు. జూనియర్ బాలికల విభాగంలో 200మీటర్ల పరుగు పందెంలో పి.బ్రాహ్మణి ద్వితీయ, ఎం.నవ్యశ్రీ మూడవ స్థానం, బాల్ త్రోలో నవ్యశ్రీ ప్రథమ స్థానం సాధించారు. సీనియర్ బాలుర విభాగంలో 100మీటర్ల పరుగు పందెంలో డి.కిరణ్ ద్వితీయ, 400మీటర్ల పరుగులో సిహెచ్ సాయిరామ్ ప్రథమ, లాంగ్ జంప్‌లో డి.కిరణ్ ద్వితీయ సాధించారు. జూనియర్ బాలుర విభాగంలో 400మీటర్ల పరుగు పందెంలో ఎన్.కార్తీక్ ప్రథమ, జి.అరవింద్ ద్వితీయ, షాట్ పుట్ లో సిహెచ్ నరసింహ ప్రథమ, లాంగ్ జంప్‌లో డి.కృష్ణ తృతీయ స్థానం సాధించారు. వీరు 28న జరిగే జిల్లా స్థాయి మెగా స్పోర్ట్స్‌కు ఎంపికయ్యారు. విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ జి.ప్రభాకర్ డైరెక్టర్ నరసింహులు, ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరి, ఉపాధ్యాయులు అభినందించారు.

పాఠశాలలో ఎంఇఒ సందర్శన

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎస్ఎస్‌సి 100 రోజుల ప్రణాళిక - ఎఫ్ఎల్ఎన్ 75రోజుల ప్రణాళికలను ఎంఇఒ టి.వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గడ్డంవారిపల్లి పాఠశాలను ఆయన తనిఖీ చేసి, ఎస్ ఎస్ సి 100 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న స్పెషల్ రెమిడియల్ క్లాసులను పరిశీలించారు. ముందుగా ప్రార్థనలో పాల్గొన్న విద్యార్థులకు నీతి సూక్తులను వర్ణించి ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్యతో కలిసి విద్యార్థులతో యోగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్షిక పరీక్షలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించడానికి ఉద్దేశించిన పదవ తరగతి వందరోజుల ప్రణాళికలో భాగంగా విద్యార్థుల సామర్ధ్యాలను పరిశీలించారు. 1వ తేదీ నుండి 5వ తరగతి వరకు అమలుపరుస్తున్న ఎఫ్ఎల్ఎన్ 75వ రోజుల ప్రణాళికలో భాగంగా విద్యార్థుల సామర్ధ్యాలను పరిశీలించారు. ఎస్ఎస్‌సి 100 రోజుల ప్రణాళిక ఎఫ్ఎల్ఎన్ 75 రోజుల ప్రణాళికలను సమర్థవంతంగా అమలుపరుస్తున్న ప్రధానోపాధ్యాయులు జి.మాలకొండయ్యను ఉపాధ్యాయులను అభినందించారు.

ఉదయగిరిని రెవెన్యూ డివిజన్ చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి నియోజకవర్గంలోని వివిధ మండలాలు కలిసి ఉదయగిరిని రెవెన్యూ డివిజన్‌గా చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ఉదయగిరి డెవలప్మెంట్ ఫోరమ్ ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి విగ్రహావిష్కరణ సందర్భంగా సోమవారం జిల్లాల పునర్విభజన మంత్రివర్గ ఉపసంఘం సభ్యుడు కూడా అయిన మంత్రి సత్యకుమార్ నెల్లూరుకు రాగా యుడిఎఫ్ నేతలు వి.శ్రీరామచంద్రమూర్తి, ఎమ్‌డి ఖాజా కలిసి ఉదయగిరి నియోజకవర్గ పట్ల జరిగిన అన్యాయాన్ని ఆయన దృష్టికి తెచ్చారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ వారోత్సవాలు

ప్రజాశక్తి-కావలి : జెఎన్‌టియు అనంతపురం ఎన్.ఎస్.ఎస్. వింగ్‌కు అనుబంధంగా పనిచేయుచున్న కావలి విట్స్ కాలేజి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధుకర్ పర్యవేక్షణలో 9వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగిన వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ వారం రోజుల కార్యక్రమంలో 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని యువకులతో కలిసి అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. దానిలో భాగంగా వారు గ్రామస్తులకు కరోనా, ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించడం, స్త్రీ సాధికారత, నీటి సద్వినియోగం, ఆరోగ్యకరమైన పెంపకము సంబంధించిన కొన్ని మందులను పంపిణీ చేయడం, గ్రామంలో పలు రకాలైన చెట్ల నాటులు, పచ్చదనం ప్రాముఖ్యత కార్యక్రమాలు జరిపారు. కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడంపై అవగాహన కల్పించి గ్రామంలో మెడికల్ క్యాంపు కూడా నిర్వహించారు. ఈ వారం రోజులు వాలంటీర్లు తమతో కలిసి అనేక కార్యక్రమాలను జరుపడం పట్ల గ్రామస్తులు తమ సంతోషాన్ని వ్యక్తపరచారు. ఈ విధంగా విద్యార్థులు పల్లెలకు వెళ్లి గ్రామస్తులతో కలిసి అనేక మంచి పనులను నిర్వహించి వారి వద్ద నుండి కూడా మంచి సాంప్రదాయాలు నేర్చుకోవడం పట్ల కళాశాల చైర్మన్ నీదుమోల్ కుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ డి.ప్రత్యూష రెడ్డి, అకాడమిక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ డి.లిఖిత్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధుకర్, సహాధ్యాపకులు రామకృష్ణారెడ్డి, అబ్దుల్ ప్రశంసించారు.

ప్రీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-కావలి : కావలి కచేరిమిట్ట దర్గా రోడ్డు ఒకటో వీధిలో ఉన్న "ది హోలీ స్పిరిట్ వర్షిప్ చర్చ్"లో పాస్టర్ డి.రతన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, మంచి భోజన సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రసంగీకులు జి.నాగరాజు (చండీఫర్) నుంచి వచ్చి క్రీస్తు జననం గురించి మరియు క్రీస్తు భూమి మీదకు రావడానికి గల ఆవశ్యకతను సంఘంలో బోధించారు. ఈ నేపథ్యంలో సంఘంలోని పిల్లలు, యవనస్థులు క్రిస్మస్ పాటలకు నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో మీకేసు స్వర్ణధ సేవాసంస్థ దిలీప్ కుమార్ రాయపాటి, వివిధ సంఘ కాపరులు సిహెచ్.ఏసు రత్నం, అనిల్ బాబు, రత్నబాబు, డేనియల్ బాబ్జి, దిహోలీ స్పిరిట్ వర్షిప్ చర్చ్ సంఘస్థులు, ప్రజలు పాల్గొన్నారు.

భారీగా తరలిన వైసిపి శ్రేణులు

ప్రజాశక్తి-ఉదయగిరి : కూటమి ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలపై చేపట్టిన కోటి సంతకాల సేకరణ పత్రాలను వైసిపి ప్రధాన పార్టీ కార్యాలయం తాడేపల్లికి తరలింపు కార్యక్రమంకు స్థానిక వైసిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ప్రయివేటు మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ముగింపు సందర్భంగా నెల్లూరు సందర్భంగా నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల కన్వీనర్ కొండా రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు మండల మాజీ వైసిపి కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షంషీర్, మండల యువజన సంఘం మండల కన్వీనర్ షేక్ ఫైరోజ్, సలీం, దస్తగిరి, అప్సర్, ఉదయగిరి మండల ఎస్‌సిసెల్ నాయకులు ఉన్నిమోల గురవయ్య, షేక్.ఫర్హీన్ పాల్గొన్నారు.

శివ శ్రీనివాస్‌కు అభినందనలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణ శివ శ్రీనివాస్ మంగళగిరిలోని సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ హాజరయ్యారు. శివ శ్రీనివాస్‌ను కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

పలుచోట్ల సిఐటియు జెండా ఆవిష్కరణలు

ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కార్మికులకు కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్ అన్నారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని డిసెంబర్‌లో జరగనున్న సిఐటియు మహాసభలు సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో ఏడుచోట్ల జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సుందర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ విశాఖపట్నంలో పెద్దఎత్తున జరగబోతుందన్నారు. ఈ కార్యక్రమానికి 10 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. దాదాపు 1500మంది డెలిగేట్స్ పాల్గొంటారని తెలిపారు. పెద్దఎత్తున దేశంలో ఉన్న అన్నిరాష్ట్రాల నుండి డెలిగేట్స్ వస్తున్నారన్నారు. ఆల్ ఇండియా మహాసభలు రాష్ట్రంలో మొట్టమొదటిసారి జరుగుతున్నాయన్నారు. 2014లో రాష్ట్రం విభజన జరిగిన తర్వాత ఇదే మొదటిసారి అని తెలిపారు. పెద్దఎత్తున ప్రతిష్టాత్మకంగా మహాసభలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ మహాసభల్లో రాబోయే రోజుల్లో భవిష్యత్తులో పెద్దఎత్తున కార్మికుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించబోతున్నామన్నారు. కార్మికులందరూ, అంగన్‌వాడీలు, స్కీమ్ వర్కర్లు, సిఐటియు అనుబంధ సంఘాలు పనిచేస్తున్న అందరూ కూడా పెద్దఎత్తున పాల్గొని ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలని ఈ మహాసభల సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు. ఆత్మకూరు పట్టణంలో ఎల్ఐసి, ఆర్‌టిసి, మున్సిపాలిటీ, విద్యుత్, అంగన్‌వాడీ, ఏకలవ్య నగర్ ప్రాంతాలలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఆత్మకూరు నాగయ్య, మహేష్, సిఐటియు గౌరవ అధ్యక్షులు కొప్పోలు డేవిడ్ రాజు, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు రాధమ్మ, సిపిఎం నాయకులు నాగేంద్ర, ఎల్ఐసి యూనియన్ నాయకులురమేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

బుచ్చిలో..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : కార్మికుల హక్కుల సాధన కోసం తిరిగి కార్మికలోకం పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జునరావు పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో జరుగనున్న సిఐటియు 18వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని సోమవారం అన్ని సిఐటియు ఆధ్వర్యంలో అన్నిసంఘాలు జెండాలను ఆవిష్కరించాయి. జనవరి 4వ తేదీన విశాఖపట్నంలో జరిగే భారీ బహిరంగ సభ, ప్రదర్శనకు కార్మికులు వేలాదిగా తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు దాసరి రాదయ్య, నాయకులు షేక్.జానీభాషా, షేక్.ఖాదర్‌బాషా, డి.మాల్యాద్రి, యూనియన్ల కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు మండల కమిటీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సిఐటియు మండల అధ్యక్షులు గడ్డం నాగేశ్వరరావు సిఐటియు జెండాను ఎగురవేశారు. అనంతరం మహాసభ పోస్టర్లను ఆవిష్కరణ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రమీల, నాయబ్, వెంకటయ్య, రమణయ్య, తదితరులున్నారు.

ఎంఎస్‌పేటలో..

ప్రజాశక్తి-ఎంఎస్‌పేట : మండల కేంద్రంలో సిఐటియు నాయకులు గయాజ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిసార్ అహ్మద్, మాజీ కార్యదర్శి అస్లాం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

శ్మశాన భూమిని రక్షించాలని వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు వెంకట్రావుపల్లి గ్రామంలో రజకుల శ్మశాన వాటిక భూమిపై అక్రమంగా సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఎస్‌టిపి నిర్మించేందుకు అధికారులు ప్రయత్నించ డాన్ని నిరసిస్తూ సోమవారం గ్రామస్తులు, ఎపి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య, జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసులు కరేటి విజయ్ ఆందోళన చేపట్టారు. గత వంద సంవత్సరాలకు పైగా శ్మశాన వాటికగా ఉపయోగంలో ఉన్న సర్వే నంబర్ 204/2 భూమిని చదును చేస్తూ అధికారులు ఎస్‌టిపి నిర్మాణానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని ఐదు కులాలకు చెందిన ప్రజలు, మహిళలు కలిసి పనులను అడ్డుకోవడంతో నిర్మాణాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. దానిపై స్పందించిన ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య ఆధ్వర్యంలో నాయకులు వెంకట్రావుపల్లి గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ఆత్మకూరు పట్టణంలోని బిఎస్ఆర్ సెంటర్ నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్‌డిఒ బి.పావనికి వినతిపత్రం అందజేస్తూ, ఎస్‌టిపి నిర్మాణానికి సర్వే నంబర్ 202/4కు మాత్రమే అనుమతులు ఉన్నాయని, అయితే అధికారులు చట్టవిరుద్ధంగా 204/2లోని శ్మశాన వాటికను ఆక్రమించారని తెలిపారు. ఈ విషయంపై స్పందించిన ఆర్‌డిఒ బి.పావని, రజకుల శ్మశాన వాటికను వారికే ఉండేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసులు, స్థానిక నాయకులు కరేటి విజయ్, తలారి నాగమణి, అంకి పుల్లయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

అమరజీవి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి, కలెక్టర్, తదితర నేతలు

అమరజీవికి ఘన నివాళులు

ప్రజాశక్తి-బిట్రగుంట : శ్రీ పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా ఆయన నడయాడిన ప్రదేశంలో నివాళులర్పించడం గొప్ప విషయమని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. సోమవారం నెల్లూరులోని జువ్వలదిన్నె గ్రామంలో శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి, వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అబ్దుల్లా అజీజ్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి ఘన నివాళులర్పించిన అనంతరం పొట్టి శ్రీరాములు స్మారక భవనంలో మాట్లాడారు. కార్యక్రమంలో డివిజనల్ అధికారి వంశీకృష్ణ, తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, కావలి డిఎస్‌పి శ్రీధర్, రూరల్ సిఐ పాపారావు, ఎస్ఐ ఎన్.ప్రభాకర్, ఎలక్ట్రికల్ ఎఇ జడరాయ, టిడిపి నాయకులు చిలకపాటి వెంకటేశ్వర్లు, ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి, కోడూరు వెంకటేశ్వర్లు, ఆది, గోవిందు, తిరుపతి, స్థానిక టిడిపి నాయకులు, అన్నిశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా సోమవారం కావలి పట్టణంలోని మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డులో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల హక్కుల కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన చేసిన త్యాగం వల్లనే ఆంధ్ర రాష్ట్ర అవతరణ సాధ్యమైం దని గుర్తుచేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని అమరజీవికి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-కావలి : ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం అశువులు బాసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జీవితం పలువురికి ఆదర్శప్రాయం అని సామాజిక వేత్త లోక్ అదాలత్ సభ్యులు మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బాలురు ఆవరణలో అమరజీవి 73వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ప్రిన్సిపాల్ నరేంద్ర శ్యామ్‌సుధాకర్ అధ్యక్షత వహించి మాట్లాడారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు దేశంలో మొట్ట మొదటిసారి బీజం వేసిన ఏకైక దార్శనికుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎంఎస్‌పేట : మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు కె.అనిల్ కుమార్, ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఒ పి.ప్రసన్నకుమారి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

వైసిపి భారీ ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : జిల్లా వైసిపి ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను నిరసిస్తూ, జిల్లాలోని 11 నియోజకవర్గాల్లో ప్రజల నుండి సేకరించిన సంతకాలను వేలాదిగా తరలివచ్చిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో నెల్లూరు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సంతకాల పత్రాల వాహనాన్ని జెండా ఊపి వైసిపి కేంద్ర కార్యాలయం తాడేపల్లికి పంపిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి కార్యక్రమానికి హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరీగ మురళీధర్, వైసిపి పరిశీలకులు జంకే వెంకట రెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

మెట్టపొలాలకు సాగునీరు

- రైతుల్లో ఆనందం చూసి మురిసిపోయిన మంత్రి ఆనం

సాగునీరు విడుదల చేస్తున్న మంత్రి ఆనం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మెట్టప్రాంతమైన ఆత్మకూరు మండలంలోని బీడు భూముల్లో నీళ్లు పారుతుంటే రైతుల కళ్లల్లో ఆనందం చూసి మనసుకు చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు సమీపంలోని వింజమూరు రోడ్డు వద్ద నబ్బీనగరం – రాజవోలు మార్గంలో సోమశిల ఉత్తర కాలువ నుంచి 42 ఆర్ మేజర్ కెనాల్‌కు గంగమ్మతల్లికి జలహారతి ఇచ్చి రైతులతో కలిసి మంత్రి నీటిని విడుదల చేశారు. బీడు భూములను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు, అభివృద్ధి ప్రదాత ఆనం రుణం తీర్చుకోలేనిదని రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తమ ఆనందాన్ని మంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ 42ఆర్ మేజర్ కెనాల్‌కు నీటిని విడుదల చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. బీడు భూముల్లో నీళ్లు పారుతుంటే అన్నదాతల కళ్లల్లో ఆనందం మనసుకు సంతృప్తినిచ్చిందన్నారు. సోమశిల ఉత్తరకాలువ రెండు జిల్లాలు, 5 నియోజకవర్గాలకు సాగునీటిని అందిస్తుందని తెలిపారు. అనేక అటవీశాఖ భూసేకరణ అడ్డంగులను అధిగమించి 42ఆర్ కెనాల్‌ను తవ్వి నబ్బీనగరం రాజవోలు నుంచి దిగువ గ్రామాలకు నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా సాగునీటి వ్యవస్థలను పునరుద్ధరించి సాగునీటిని సమృద్ధిగా అందించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ శ్రీహరినాయుడు, సోమశిల ఎస్ఇ వెంకటరమణారెడ్డి, సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కేశవ్‌చౌదరి, ఎంపిపి కేత వేణు గోపాల్‌రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, కేత విజయభాస్కర్ రెడ్డి, యువ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఆత్మకూరు ఆర్‌డిఒ పావని, తహశీల్దార్ పద్మజ, ఇరిగేషన్‌శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం చేస్తున్న నాయకులు

రూ.40వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన టిడిపి కార్యకర్త దేవరకొండ అంకమ్మ కుటుంబాని టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, మాజీ సర్పంచ్ గంగవరపు పుల్లయ్య, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు గంగవరపు శివరామయ్య, సీనియర్ టిడిపి నాయకులు చంద్ర ప్రభాకర్ నాయుడు సోమవారం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె మృతి పార్టీకి తీరని లోటు అని స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు వారి పిల్లలు దేవరకొండ సంధ్య, దేవరకొండ సౌజన్య, దేవరకొండ శరత్‌లకు కుటుంబ ఖర్చుల నిమిత్తం టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు రూ.10వేలు, జెడ్‌పిటిసి రావిళ్ల నాగేంద్ర రూ.5వేలు, మాజీ సర్పంచ్ గంగవరపు పుల్లయ్య రూ.5వేలు, మాజీ టిడిపి మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య రూ.5వేలు, సీనియర్ టిడిపి నాయకులు చంద్ర ప్రభాకర్ నాయుడు రూ.10వేలు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు గంగవరపు శివరామయ్య రూ.5వేలు చొప్పున మొత్తం రూ.40 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబానికి అన్నివిధాలుగా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా చెంచులబాబు

ప్రజాశక్తి-వింజమూరు

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా జి.చెంచులబాబును జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. వింజమూరు మండలంలో సుదీర్ఘకాలం ఎపి యుటిఎఫ్‌లో అధ్యక్షుడిగా ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర కౌన్సిలర్‌గా ఉంటూ ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తూ ఉపాధ్యాయుల మన్ననలను అందుకున్న వింజమూరు మండలానికి చెందిన జి.చెంచుల బాబును యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండల ఉపాధ్యాయులందరూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి శంకుస్థాపనలు చేశారు. గ్రామంలోని తుపాన్ షెల్టర్ పక్కన నిర్మించనున్న గ్రామ పంచాయతీ నూతన భవనానికి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి అధికారులు, టిడిపి నాయకులు గ్రామస్తులతో కలిసి, భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి ప్రభుత్వం రూ.32 లక్షలు మంజూరు చేయడం విశేషం. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రూ.5లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన సిసి రోడ్డు నిర్మాణానికి కూడా ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రామ మౌలిక వసతుల బలోపేతమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సభా ప్రాంగణం వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలంలోని గీత కార్మికులకు ఎంఎల్ఎ చేతుల మీదగా ఐడెంటిటీ కార్డులను అందజేశారు. గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. సభలో ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మన్నంగిదిన్నె గ్రామానికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, సబ్సిడీల ద్వారా అవసరమైన పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటామని ఎంఎల్ఎ స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అధికారులు, కావలి ఎంపిడిఒ రహీం, పంచాయతీరాజ్ డి.ఇ. డి.శ్రీనివాసరావు, కావలిరూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, టిడిపి సీనియర్ నాయ కులుపాలడు గురంగారావు, నాయుడు రాంప్రసాద్, మన్నంగిదిన్నె మాజీ సర్పంచ్ మోర్ల వెంకట్రావు, సొసైటీ ప్రెసిడెంట్ ఉప్పాల శ్రీనివాసులు, నాసిన ప్రసాద్, కావలి రూరల్ మండలం జనసేన అధ్యక్షులు గుడిపల్లి వెంకయ్య, మాజీ సర్పంచ్ దేవరకొండ కోటేశ్వరరావు, అనపల్లి వెంకటేశ్వర్లు, అరగల ఏకోబు, సూరిపోగు రఘుపతి పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి

ప్రజా సేవకుడు 'గిరిబాబు'

- ప్రజామన్ననలు పొందుతున్న స్వచ్ఛంద సేవకుడు గిరిబాబు

ప్రజాశక్తి-జలదంకి

తమ కాలనీలోని ప్రజలకు ఏ కష్టం వచ్చినా తన కష్టంగా భావించి స్వచ్ఛందంగా సేవలందిస్తున్న చిన్నక్రాకకు చెందిన వట్టికాల గిరిబాబు ప్రజా సేవకుడిగా మన్ననలు అందుకుంటున్నాడు. టిడిపి వీరాభిమాని గిరిబాబు పదవి లేని ప్రజాసేవకుడిగా గ్రామంలో పేరు సంపాదించుకున్నాడు. 200 కుటుంబాలకు పైగా ఉన్న ఎస్‌సి కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. దాంతో గ్రామంలో మురుగుచేరి దుర్గంధం వెదజల్లుతుంది. మొన్నటి మొంథా తుపాన్, నిన్నటి దిత్వా తుపాన్‌ల ప్రభావం వల్ల కురిసిన భారీ వర్షాలకు మురుగుతోపాటు కలుపు కంపచెట్లు పెరిగిపోయాయి. ఈ కాలనీలో అంతంత మాత్రంగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థ వల్ల పల్లపు ప్రాంతాల్లో మురుగు చేరి దుర్గంధానికి నిలయంగా కాలనీ తయారైంది. భారీ వర్షాలకు తోడు చలి తీవ్రత కూడా అధికమైంది. దాంతోపాటు జలుబు జ్వరాలు దగ్గు వ్యాధులు ప్రబలాయి. ఈ నేపథ్యంలో కొత్తగా ప్రచారంలోకి వచ్చిన స్క్రబ్ టైపస్ జ్వరం ప్రజలను వణికిస్తూ భయాందోళనకు గురిచేస్తుంది. విషజ్వరాల ప్రభావం వల్ల పల్లె పడకేసింది. పిల్లా పెద్దా అంతా జ్వరాల బారిన పడి మంచం పట్టారు. మురుగు వల్ల అపరిశుభ్రమైన వాతావరణం ఏర్పడడంతో వ్యాధి వస్తుందని ప్రభుత్వం ఉందని వైద్యాధికారులు పేర్కొంటున్నారు. మురుగు లేకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకుంటే వ్యాధి ప్రమాదం తప్పుతుందని వైద్య ఆరోగ్యశాఖలు చేస్తున్నాయని సూచనలు చేస్తున్నాయి. దాంతో గ్రామంలో ప్రజలంతా జ్వరాల బారినపడి మంచం పట్టడంతో పాటు అపరిశుభ్రమైన వాతావరణం నెలకొంది. ఇక్కడ దీనస్థులపై అటు ప్రభుత్వం గానీ అధికారులు గానీ పంచాయతీ పాలకొల్లు గానీ పట్టించుకోలేదని విమర్శలున్నాయి. అందుకు చలించిన కాలనీకి చెందిన యువ నాయకుడు వట్టికాల గిరిబాబు గ్రామంలోని మురుగు తొలగిస్తే వ్యాధులు తగ్గుముఖం పడతాయి అన్న దృఢ సంకల్పంతో ముందడుగు వేశాడు. మురుగు నిర్మూలనకు మూలాన్ని కనుగొన్నాడు. కాలనీలోని మురుగు నీరంతా బయటకు వెళ్లే ప్రధాన కాలువ పూడికతో కంప చెట్లతో నిండిపోయి ఉంది. దాంతో గిరిబాబు స్వీయనిధులు వెచ్చించి ప్రొక్లెయిన్ ద్వారా పుడికితో నిండిపోయిన కాలువను శుభ్రం చేయించాడు. దాంతో కాలనీలోని మురుగునీరు అంత బయటకు వెళ్లిపోవడంతో గ్రామంలో నెలకొన్న దుర్గంధం పీడ విరగడైంది. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్నర కాలం గడిచినప్పటికీ ఇలాంటి పదవులు ఆశించకుండా ప్రజాసేవ పరమావధిగా స్వచ్ఛందంగా పనులు చేస్తున్న గిరిబాబును కాలనీవాసులతో పాటు చినక్రాక గ్రామస్తులంతా ప్రశంసిస్తున్నారు. పార్టీ కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనులు చేసి యువతకే టిడిపి పదవుల పండుగలో స్థానం కల్పించామని ఆ పార్టీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది. గిరిబాబు లాంటి స్వచ్ఛంద సేవకులు ఆ పార్టీ పెద్దలకు కనిపించకపోవడం ఆశ్చర్యం గోలుపుతుంది.

చెట్లు తొలగింపు కార్యక్రమాన్ని చేపడుతున్న గిరిబాబు

In the Court of the Principal Senior Civil Judge : Nellore
E.A.No. 74 / 2025
E.P.No. 168 / 2018
O.S.No. 73 / 2016

1. **Shaik Madar Basha** (Since died)
2. **Shaik Masthan**
and 5 others - Petitioners / Decree holders
Vs
1. **Sk. Babu**
2. **Shaik Haseena**
- Respondents / Judgment debtors

Notice

To,
R1. Sk. Babu, S/o Sk. Rahim,
resident of 25/6/158,
N.B.T. Colony, 6th Street,
Vengalarao Nagar, Nellore City.

పై నెంబరున పిటిషనర్లు/డిక్రీ హోల్డర్స్ తేది:02-05-2025దిన ఇ.పి. నెం.168/2018 ఇన్ ఒ.ఎస్.నెం.73/2016 కేసును కోర్టు వారు డిస్మిస్ చేసినందున, సదరు డిస్మిసల్ ఆర్డర్‌ని సెటసైడ్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే30-12-2025ది** కి వాయిదా వేసి యున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పమిడి ఝాన్సీ, బి.కాం., ఎం.ఎల్.,
పిటిషనర్లు / డిక్రీ హోల్డర్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Principal District Judge : Nellore
I.A.No. 676 / 2025
I.A.No. 1032 / 2022
O.S.No. 98 / 2012

1. **Munaga Nageswara Rao**
2. **Polamreddy Ravindra Reddy**
- Petitioners / Plaintiffs
Vs
1. **Bollineni Venkata Ramanaiah**
and 2 others - Respondents / Defendants
4. **The General Manager,**
M.P.Rural Roads Development Authority,
Project Implementation Unit, Maheswar,
Madya Pradesh - 451224.
5. **The Executive Officer,**
M.P.Rural Roads Development Authority,
Paryavas Bhavan Block-2, 5th Floor Bhopal,
Madya Pradesh - 462001.
- Respondents / Garnishee

Notice

To,
R1. Bollineni Venkata Ramanaiah,
S/o **Kondapa Naidu,**
R2. Bollineni Amareswari,
W/o **Venkata Ramanaiah,**
R3. M/s. Shambhavi Engineers, Nellore,
represented by its Managing partner **Bollineni Venkata Ramanaiah, S/o Kondapa Naidu,**
R1, R2 & R3 are residing at Door No.25-2-507, New Military Colony, Vedayapalem, Podalakuru Road, Nellore, SPSR Nellore District.

పై నెంబరున పిటిషనర్లు/వాదులు 4, 5 రెస్పాండెంట్లు నుండి 3వ రెస్పాండెంట్‌కి రావలసిన అమౌంట్‌ను సెండ్‌ఫర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే23-12-2025ది** కి వాయిదా వేసి యున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనర్లు / వాదులు తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Family Judge : Nellore.
F.C.O.P.No. 108 / 2025

Vasipalli alias **Nattalam Prasanthi** - Petitioner
Vs
Vasipalli Sridhar Reddy - Respondent

Notice

To,
Vasipalli Sridhar Reddy,
S/o **Ramana Reddy,**
Resident of D.No. 27/5/173, Gowda Hostel Centre, Balaji Nagar, Nellore City-524002.

పై నెంబరు గల పిటిషన్‌లో పిటిషనరు మీ నుండి విడాకులు కోరుతూ మీ పై హిందూ వివాహ చట్ట ప్రకారం మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే07-01-2026ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

బి.రామారావు, బి.కాం., బి.ఎల్.,
పిటిషనర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

ఇంధన పొదుపుపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు: జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా కందుకూరు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కందుకూరు డివిజన్లోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని కోరుతూ అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా కందుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అత్తంటి వీరయ్య ఆధ్వర్యంలో కందుకూరు ఎలక్ట్రికల్ డివిజన్ ఆఫీసు నుండి కందుకూరు డివిజన్లోని అందరూ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు.

ఉచిత గ్యాస్ పంపిణీ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: మండలంలోని గంగపట్నం గ్రామంలోని గిరిజన కాలనీలో గిరిజన నాయకులు ఎందేటి సురేంద్ర ఆధ్వర్యంలో ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గిరిజన నేత ఎందేటి సురేంద్ర లబ్ధిదారులకు గ్యాస్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన గిరిజనులు తమ కుటుంబాలకు మేలు చేసే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గిరిజన నేత ఎందేటి సురేంద్రకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే కార్యక్రమానికి సహకరించిన ఇందుకూరుపేట భాషా భారత్ గ్యాస్ సంస్థకు కూడా ధన్యవాదాలు తెలిపారు. గిరిజనుల సంక్షేమం, అభ్యున్నతే లక్ష్యంగా ఎందేటి సురేంద్ర చేస్తున్న సేవలు అభినంద నీయమని పలువురు పేర్కొన్నారు. గిరిజన కుటుంబాలకు అవసరమైన మౌలిక సదుపా యాలు అందించడంలో సురేంద్ర చూపుతున్న చొరవ సంతోషకరమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిం చాలని ఆకాంక్షించారు.

విద్యార్థులతో ట్రీ ప్లాంటేషన్

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరా మిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్పెషల్ క్యాంపులో భాగంగా కొండబిట్రగుంట ఆలయం ప్రాంతంలో పాఠశాల ప్రాంతంలో, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కల పెంపకం వల్ల గాలి శుద్ధి, పర్యావరణ సమతుల్యత, మానసిక ఆరోగ్యం మెరుగు పడటం, నేలకోత నివారణ, వన్యప్రాణులకు ఆవాసం వంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ సమన్వయకర్త ఎ.కిరణ్ కుమార్, గ్రామస్తులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో చెట్లు తొలగింపు

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ ఇబ్రహీంపేట జామియా మసీదుకు సంబంధించిన ముస్లిం శ్మశాన వాటికలో చెట్లు, చెత్త విపరీతంగా ఉండడంతో బిఎంఆర్ యువసేన సమీయుల్లా ఆధ్వర్యంలో ముస్లిం యువకులు సోమవారం పిచ్చి చెట్లను తొలగించారు. కార్యక్ర మంలో మొగల్ రఫీ, రియాజ్, భాయ్ మాహీన్, బిఎంఆర్ యువసేన ఉపాధ్యక్షులు డబీర్ శ్రీధర్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

భూములు క్రమబద్ధీకరణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండల పరిధిలోని రైతులందరూ సాదా బైనామా కింద కొనుగోలు చేసిన పట్టాదారు భూములను క్రమబద్ధీ కరించుకోవాలని మండల తహశీల్దారు కె.అనిల్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాదాబైన మా కింద కొనుగోలు చేసిన భూమిని డిసెం బర్ 31 వరకు క్రమబద్ధీకరిం చుకోనేందుకు అవ కాశాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలియజేశారు. రైతులు కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరి ంచుకునేందుకు మీకు అందుబాటులోని సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

ఘనంగా శ్రీపొట్టి శ్రీరాములు వర్ధంతి

ప్రజాశక్తి-కందుకూరు

శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం కందుకూరులోని వెంకట నారాయణ బజార్‌లో ఆయన విగ్రహానికి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కూటమి పార్టీల నేతలు సహ ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఎంఎల్ఎ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు మాట్లాడే వారి కోసం ఒక ప్రత్యేక రాష్ట్రం ఉండాలన్న లక్ష్యంతో శ్రీ పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహారదీక్ష చేసి తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఆర్యవైశ్య నాయకులు మురారి శెట్టి వెంకట సుబ్బారావు కొత్తూరు వెంకట సుధాకర్, కాకుమాని ప్రవీణ్, మురారిశెట్టి శ్రీకాంత్, మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్త వెంకటేశ్వర్లు, ఇమ్మడిశెట్టి సుబ్బారాయుడు, ఇన్నమూరి నరసింహం ఉన్నారు.

వైసిపి కార్యాలయంలో..: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయక పోరాడిన త్యాగజీవి పొట్టి శ్రీరాములు వైసిపి నాయకులు కొనియాడారు. ఆయన వర్ధంతి

శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్‌పి

సందర్భంగా సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వాణిజ్య విభాగం అధ్యక్షులు కందగడ్డల వెంకటేశ్వర్లు,టౌన్ వాణిజ్య విభాగం అధ్యక్షులు నాగసూరి శ్రీనివాసులు ఉన్నారు.

నెల్లూరు కార్పొరేషన్ : అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కార్యాలయం పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు సమర్పించారు. ఆ పార్టీ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడారు.

ఉలవపాడు : మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయన విగ్రహానికి పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు.మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాపనపల్లి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు బలసా సురేష్ ,కార్యదర్శి పొన్నూరు రామాంజనేయులు ఉన్నారు.

గుడ్లూరు : ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి తాసిల్దార్ బాలకిషోర్ పూలదండలు వేసి సోమవారం నివాళులు అర్పించారు రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన ప్రాణ త్యాగం ఎవరు ఎప్పటికీ మరిచిపోలేరని అసమాన సాహస వీరుడు అయిన పొట్టి శ్రీరాములు బాటలో ప్రతి ఒక్కరు నడవాలి అన్నారు వీఆర్వో చలమారెడ్డి టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ గుడ్లూరు సహకార సొసైటీ అధ్యక్షులు దా మా వెంకటేశ్వర్లు వీఆర్ఏల సంఘం అధ్యక్షులు నరసింహ గుడ్లూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు చిన్న గరటయ్య కొండయ్య శెట్టి ఉన్నారు.

కోవూరులో మంచు దుప్పటి..

ప్రజాశక్తి-కోవూరు: ఉదయం 8 గంటలు గడిచినా పొగమంచు పూర్తిగా తగ్గకపో వడంతో వాహన చోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారులపై దట్టంగా కమ్ముకున్న పొగమంచు కారణంగా ముందున్న వాహ నాలు స్పష్టంగా కనిపించక ప్రమాద భయం నెలకొంది. దగ్గరకు వచ్చిన తర్వాతే ఎదురు వాహనం కనిపించే పరిస్థితి ఏర్పడడంతో వాహనదారులు భయభ్రాం తులకు గురయ్యారు.పొగమంచు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ద్విచక్ర, త్రిచక్ర వాహనాలతో పాటు నాలుగు చక్రాల వాహనాలు కూడా అత్యంత నెమ్మదిగా ప్రయాణించాల్సి వచ్చింది. ముఖ్యంగా ప్రధాన రహదారులపై రాకపోకలకు అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ జామ్ పరిస్థితి నెలకొంది. కొందరు వాహన దారులు హెడ్‌లైట్లు, హారన్‌ల సహాయంతో ప్రయాణం

మంచుతో కప్పబడ్డ రోడ్డు

సాగించాల్సి వచ్చింది.

కూలీలకు తప్పని అవస్థలు

రోజువారీ కూలిపనులకు వెళ్లే కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పొగమంచు కారణంగా బస్సులు ఆలస్యంగా రావడంతో కూలీలు గంటల తరబడి బస్టాప్‌లలో ఎదురుచూడాల్సి వచ్చింది. పనిస్థలాలకు సమయానికి చేరుకోలేకపోవడంతో కొందరు ఉపాధిని కోల్పోయే పరిస్థితి కూడా ఎదురైంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు బయలుదేరిన ఉద్యోగులు సైతం ఆలస్యానికి గురయ్యారు.పొగమంచు కారణంగా రహదారులపై ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముందున్న వాహనం కనిపించక ఆకస్మిక బ్రేకులు వేయాల్సి రావడంతో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల రహదారులపై పరిస్థితి మరింత దయనీయంగా ఉందని పేర్కొన్నారు. అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచన పొగమంచు తీవ్రత తగ్గే వరకు వాహన దారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు. వేగ నియంత్రణ పాటిస్తూ, లైట్లు వేసుకొని ప్రయాణించాలని, అవసరం లేని ప్రయాణాలను వాయిదా వేసు కోవాలని ఎస్ఐ ముత్యాలరావు సూచిస్తు న్నారు. వాతావరణ పరిస్థితులు మెరుగుపడే వరకు జాగ్రత్తలు పాటించాలని హెచ్చరి స్తున్నారు. ప్రస్తుతం నారాతలకు వెళ్తున్నారు అందువల్ల వాహన చోదకులు జాగ్రత్తలు పాటిం చాలన్నారు.

రైతుల అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :రైతు పక్షపాతి తెలుగు దేశం ప్రభుత్వమని తోటపల్లి గూడూరు మండలం పేడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) చైర్మన్ గూడూరు నారా యణ పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పిఎసిఎస్ లో దిత్వా తుఫాన్ బాధిత రైతులకు సబ్సిడీ పై విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ రైతులకు 80 శాతం సబ్సిడీ

ఇప్పించిన ఘనత సోమిరెడ్డికి దక్కు తుంన్నారు. దిత్వా తుఫాన్ తో దెబ్బ తిన్న అన్నదాతల సంక్షేమానికి కూటమి (టిడిపి) ప్రభు త్వం పెద్ద పీట వేస్తోందని పేర్కొ న్నారు. సోమవారం మండలం పెడూరు లో దిత్వా తుఫాన్ బాధిత రైతులకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేశారు. నారుమడులు దెబ్బతిన్న రైతులు రైతు సేవా కేంద్రాలను సంప్రదించి గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా విత్తనం పొందవ చ్చన్నారు. నారు మడులు దెబ్బ తిన్న రైతులు ఈ అవకా శాన్ని ద్వినియోగపరచుకోవాలని సొసైటీ చైర్మన్ నారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,గూడూరు నారాయణ, సోమిరెడ్డి రేవంత్ రెడ్డి,పంది రాధ కష్ణయ్య, గండవరపు సోమశేఖర, సంగారు శివయ్య, బద్వేల్ నవీన్, గ్రామ వ్యవసాయ సహాయకుడు జి.సుమంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

'వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్'

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండలంలోని పొనుగోడు గ్రామంలో వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు కె.అనిల్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను త్వరితగతన పరిష్కరిం చడం గానూ ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని కావున ఈ అవకాశాన్ని ప్రతి రైతు ఉపయోగించుకొని వారివారి రెవెన్యూ సమస్యలను, పరిష్కరించ కోగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఈనెల 16వ తేదీ, 23వ తేదీ, 30వ తేదీ పొనుగోడు గ్రామంలో గ్రామసభ నిర్వహిస్తామని, ఆ సభలో గ్రామ సర్వేయర్లు, మండల సర్వేయర్లు, మండల రీసర్వే అధికారులు తదితరులు అందరూ పాల్గొంటారని, రైతులు విరివిగా పాల్గొని, మీకు సంబంధించిన వన్‌బి, అడంగల్, పట్టాదారు పాసుపుస్తకం, అన్ని రకాల సేవలను పొందగలరని తెలియజేశారు.

ప్రసాదాల విక్రయాలలో నిర్లక్ష్యం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవార్ల దేవస్థానంలో ప్రసాదాలు విక్రయించే సమయాలలో సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు భక్తులను విస్మయానికి గురిచేస్తుంది. అమ్మవారి ప్రసాదాలు కొనుగోలు చేసే లడ్డుతోపాటు పలు రకాల ప్రసాదాలను భక్తులకు గతంలో కవర్లలో పెట్టి విక్రయించేవారు.ఈ కవర్లను నెల్లూరుకు చెందిన సిఎంఆర్ వస్త్ర దుకాణం యాజమాన్యం సరఫరా చేసేవారు. ఈ క్రమంలో కవర్లు గత కొన్ని రోజులుగా అందుబాటులో లేకపోవడంతో ప్రసాదాలను భక్తుల చేతులకే ఇస్తున్నారు.కనుపూరు కు చెందిన ఓ భక్తుడు సోమవారం నాడు అమ్మవారి దర్శనార్థం వచ్చి ప్రసాదాలు కొనుగోలు చేశా డు. ఆయనకు లడ్డు, పులిహోర ప్రసాదాలను నేరుగా చేతికి ఇవ్వడంతో సదరుభక్తుడు కవరు లో పెట్టి ఇవ్వాలని కోరగా సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని భక్తుడు ఆరోపించాడు. కవరులో ఇవ్వాల్సిందిగా ఆయన కోరడంతో ఇష్టమైతే తీసుకో లేదంటే లేదని అక్కడి సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని భక్తుడు ఆరోపించాడు. దూరప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనం కోసం వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. భక్తులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతో చరిత్ర కలిగిన అమ్మ వారి ఆలయ పటిష్ఠకు భంగం కలుగుతుందని భక్తులు ఆరోపిస్తున్నారు. విషయమై ఆలయ చైర్మన్ తిరు మూరు అశోక్ రెడ్డి ని వివరణ కోరగా కవర్లు పూర్తిగా అయిపోయాయని త్వరలో అందుబా టులోకి తెచ్చి భక్తులకు ఇబ్బంది కలగకుండా యధావిధిగా ప్రసాదాలు కవర్లలో నింపి అందజేస్తామన్నారు. భక్తుడు పై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రసాదాల సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

భూమి పూజ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: కర్మకృతువుల భవన నిర్మాణం త్వరగ తిన పూర్తి చేస్తామని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు.స్థానిక గాంధీ నగర్ లో శ్మశాన సమీపంలోకర్మకృతువుల భవన నిర్మాణ భూమి పూజ సందర్భంగా సోమవారం ఆమె పాల్గొనగా ముఖ్య అతిథిగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్మకతువుల లాంటి అత్యవసర పనుల కోసం ఎంపీ ల్యాడ్స్ నుంచి 25 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. బుచ్చి రెడ్డిపాలెం పట్టణ మెయిన్ రోడ్డుకు 8.5 కోట్ల రూపాయలు మంజూ రయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. కార్యమంలోమున్సిపల్ కమిషనర్ కమిషనర్ రెడ్డి బాలకష్ణ, చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టంగుటూరు మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, వైస్ చైర్మన్లు, పఠాన్ నసీన్ ఖాన్, ఎరటపల్లి శివకుమార్ రెడ్డి, కష్ణర్, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం బేతనియపేట గ్రామంలో టిడిపి యువనేత, బోగోలు ఐటిడిపి అధ్యక్షుడు గోచిపాతల సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రీ%-%క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన వివిధ వినోద కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన వారికి ఎంఎల్ఎ చేతుల మీదుగా బహుమతులు అందజే శారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బోగిరి ప్రభాకర్, టిడిపి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, క్రైస్తవ సోదరులు పెద్దసంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.